

# హెడ్ గుమాస్తా

రచన :- శ్రీమతి వసంత రామానుజం.

ఉదయం 10 గంటలు కావస్తోంది. గబగబ టవున్ బస్సుదిగాడు హెడ్ గుమాస్తా శ్రీనివాసరావు. ఆఫీసు టైము 10 కావడం వలన పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ రోడ్డు మీద నడుస్తున్నాడు. మరో పదినిముషాలకంతా ఆఫీసు చేరుకున్నాడు పాపం.

ఎండలు విపరీతంగా వున్నందు వలన, ఉసూరు మంటూ కుర్చీలో కూర్చొన్నాడు శ్రీనివాసరావు. మేనేజరు యితనికన్న ముందుగా వచ్చి తనరూములో కూర్చొని వున్నాడు. మరికొందరు లేటుగా వస్తూవుండేవారు. ఇంతలో ఆఫీసుబాయ్ "సార్! మేనేజరు మీకోసం పిలిచారు" అన్నాడు.

శ్రీనివాసరావు కుర్చీనుండి లేచి లోపలకు వెళ్లి మేనేజరును చూసి "నమస్కారం సార్!... అన్నాడు.

మేనేజరు తల వంచుకొని వున్న అతను తల ఎత్తి చూచి నమస్కారం చేస్తూ 'ఏమండి శ్రీనివాసరావు గారు! మీరు యీ ఆఫీసుకు హెడ్ గుమాస్తా! మీరు అందరి కంటె కొంచెం ముందుగా రావడం మాని లేటుగా వస్తారా? అన్నాడు సీరియస్ గా.

శ్రీనివాసరావు కొంచెం సందేహిస్తూ "మరేం లేదండి టవున్ బస్సులేటుగా వచ్చింది" అన్నాడు.

"ఏదో ఒకటి కుంటిసాకులు చెప్పి తప్పించుకోండి, కాని మీరు చేసేపని మీకు తెలియదు. అని సరేనండి ఈ సం॥ము స్టేట్ మెంటు చేసిపెట్టారా? 8వ తేదిలోపల ఆడిట్ రిపోర్టుకు పంపాలి" అన్నాడు మేనేజరు.

వెంటనే శ్రీనివాసరావు "ఇదిగో తెస్తానండి" అని తన సీటుదగ్గర వచ్చి. కొన్ని ఫైల్సుతీసుకొని వెళ్ళి ఒకొక్క ఫైల్సు చూపించాడు. "సార్! నాలుగు నెలల స్టేట్ మెంటు ఫైల్సు చేశాను. మిగత 8 నెలల స్టేట్ మెంట్స్ చేయాలి. రెండు మూడు రోజులలో పూర్తి చేస్తాను" అన్నాడు.

మేనేజరు "నాలుగునెలల స్టేట్ మెంటు అలావుంచండి; చూస్తాను మిగత నెలల స్టేట్ మెంటు ఎలా చేస్తారో, ఏమో నాకు తెలియదు. మీయింటికి అయినా తీసుక వెళ్ళి, గడువులో పూర్తి చేసుకరండి" అన్నాడు.

శ్రీనివాసరావు సరేనని రూము నుండి బయటకు వచ్చి 'ఉసూరుమంటూ' తన కుర్చీలో కూర్చొన్నాడు. అన్ని సీట్లలోనూ, గుమాస్తాలు కుర్చీలో కూర్చొని వార్ల వార్ల పనులు చేసుకుంటూ వుండిపోయారు. కాని టైపిస్టు రాధ యింకనూ రాలేదు. మరో పదినిమిషాలకు రాధ మోహినిలాగ కాళ్ళగజ్జెలు గల్లుగల్లు మంటురానే వచ్చింది. రావడంతోటే శ్రీనివాసరావుకు 'నమస్కారం' చేస్తూ అటెండెన్సు రిజిష్టర్ లో సంతకం చేయడానికి తీసుకున్నది.

---

బైబై, బైబై, టాటా టాటా టాటాల ధ్వని తప్పితే ఏది వినిపించదు అక్కడ.

అనురాధ మాత్రము బిగ్గరగా "అత్తయ్య మామయ్యా, ఆరోగ్యం మాత్రము జాగ్రత్త" అని ఇంకేమో చెపుతుంది.

నా మనసుకు ఏమి వినిపించుట లేదు.

కాని ఏదో అనిపిస్తుంది. అదే నే వెళ్ళకున్నా, అబ్బాయి వాళ్ళయిన వెళ్ళారనే సంతృప్తి. అబ్బాయి వచ్చిన తర్వాత కనీసము ఫోటోలయినా చూద్దామనుకున్నాను.

రాధని ఇంటికి పంపించాను.

హోటల్ కు వెళ్ళి కాఫీ త్రాగాలనిపించింది వెళ్లాను.

రికార్డు మ్రోగుతుంది "బృందావన మనది అందరిది."

సర్వర్ వచ్చి "ఏం కావాలి సార్" అని అడిగాడు. అనుకోకుండానే, అప్రయత్నంగానే "బృందావనము" అని అన్నాను.

శ్రీనివాసరావు "ఏమండి రాధదేవిగారు! ఇది ఆపీసు, పబ్లిక్ పార్కులాగ ఎప్పుడైనా రావడం, పోవడం ఏమంత బాగులేదు. ఇదేకడపటి వార్నింగ్ ఇలాగా మరో సారి జరిగిందో పైవాళ్ళకు రిపోర్టు చేయాల్సి వస్తుంది, మీరుకూడ భాధ పడాల్సివస్తుది జాగ్రత్త..." అన్నాడు సీరియస్స్గా.

రాధకు హెడ్ గుమాస్తాను తన కండ్లతో కాల్చి చంపేద్దామా అనే అంత కోపంవచ్చింది. పాపం ఏంచేస్తుంది తనది కూడ కొంత తప్పువుంది. మనసులోనే తిట్టుకుంటూ అటెండెన్స్ రిజిష్టలో సంతకంచేసి తన సీటులో వెళ్ళి కోర్చొన్నది.

మరి కాసేపటికి భాస్కర్ అనే క్లర్కువచ్చి శ్రీనివాసరావు దగ్గర ఒక చీటీ యిచ్చాడు. హెడ్ గుమాస్తా ఆచీటీని చదివి "భాస్కర్! మీరే కొంత ఆపీసు విషయాలు తెలిసిన వారని, వర్కు బాగా తెలుసు నని. అనుకున్నాను, మీ యిష్టప్రకారం లేనిపోని వాటికోసం క్రికెట్ మేచ్చ్ అని, దానికి దీనికి అని అనవసరంగా వారం రోజులు సెలవు పెడితే; ఇక్కడ ఆపీసు పనులు ఎవరు చూస్తారు" అన్నాడు విసుగ్గా.




శ్రేష్టతకు - నవ్యతకు
మన్నికకు.

'మహాలక్ష్మి' బనియన్లనే వాడండి,

—: తయారించువారు :—

MAHALAKSHMI KNITTING MILLS
TIRUPUR-638602

భాస్కర్ "అదేమి నాకు తెలియదు. సెలవు ఇస్తారా? లేదా? అన్నాడు సీరియస్‌గా.

"సెలవు లేకేంవుంది. ఇస్తాను. వారంరోజులు సెలవు చాలదు. ఇక్కడ మా ఆపీసులో ఆడిట్ చెకింగ్ వుంది. స్టేట్‌మెంట్సులు తయారు చేయాలి. మీరు 1 నెల సెలవు తీసుకోండి. మీ బదులుగా ఆ ఒక నెల వేరేవాణ్ణి వుంచుకొని మాపనులు చేసు కుంటాము." అని గబగబ ఆ కాగితంలో 1 నెల సెలవు మంజూరు చేసినట్లు వ్రాసి "బెల్" కొట్టాడు. ప్యూన్ రాగా "ఈ కాగితాన్ని మేనేజరు టేబుల్ మీద వుంచు" అని అతనికిన్నూ "మన అటెండరు రామన్‌ను రేపటి నుండి భాస్కర్ సీట్లులో టెంపరరీగా గుమాస్తాగా 1 నెల ప్రమోట్ చేశాను. రేపటి నుండి అతని సీటు తీసుకొని వారి వుద్యోగం చూడమను" అన్నాడు.

ప్యూన్ సంతోషంగా "సరిసార్" అన్నాడు. భాస్కర్‌ను చూచి "ఇక మీరు వెళ్లొచ్చు". అన్నాడు శ్రీనివాసరావు. భాస్కర్ ఏమి మాట్లాడకుండా వెళ్ళి పోయాడు

భాస్కర్ ఆ ఆపీసులో బి. కామ్. చదువు కొన్నవాడు డబ్బు బాగవుండే మనిషి. హెడ్ గుమాస్తాకు చదువు లేకపోతేను; ఆనాటి స్కూల్ ఫైనల్ చదివి తనకాళ్ళ మీదనే వుంటూ కష్టపడి క్రింద అటెండరుగా నుండి హెడ్ గుమాస్తా పదవికి వచ్చాడు. శ్రీనివాసరావు ఏపని చేస్తేను అది మంచి పనిగానే వుంటుందని ఒకొక్క సారి మేనేజరు కూడ యితని మాటకు అడ్డుచెప్పడు.

శ్రీనివాసరావు ఇంటి పనులు, ఆపీసుపనులు, అన్ని పనులు తన తలమీద వేసుకొని బట్టి, ఎంతో కష్టపడి ఏ పని చేస్తేను వాటిలో కొంత అయిన తప్పులు వుండేది. శ్రీనివాసరావుకు ఒక్కగానొక కూతులు రమ, భార్య లక్ష్మి. భార్యచూడటానికి లక్ష్మిలాగ వుండేను, ఆ చదువుల్లోను, సంస్కారంలోను శ్రీనివాసరావుకన్న రెండు మెట్లు ఎక్కువనే నేర్చుకున్నది. తనభర్త యొక్క పరిస్థితి బాగుగా తెలిసికొని, అందుకనుగుణ తగిన రీతిగానడచు కొనేది.

శ్రీనివాసరావు ఇంటిలో ఉప్పు మొదలుకొని, నూనె, బియ్యం వరకు అన్నీ చూచుకోవడం వలన అతనికి కష్టంగా వుండేది. హెడ్ గుమాస్తా వుద్యోగంలో వుంటేను, ఇంటిపని ఆఫీసుపని అన్నీ తానే చూచుకోవాలి. అన్నే భారం అతనిది. కాని కాలంఅంతా ఒకే విధంగా వుండదు. వయసులో వున్నప్పుడు అప్పటి చురుకుదనం, వుత్సాహం ముసలితనంలో వుంటుందా? శ్రీనివాసరావుకు 45 సం॥లు కావస్తుంది. కాని చూడటానికి వయసు అంతగా ఎక్కువ వున్నట్లు కూడ తెలియదు.

ఆరోజు తనపనిలో తాను చూసుకుంటూవుండగా యింతలో ప్యూన్ వచ్చి "సార్! మేనేజరు గారు మిమ్మల్ని పిలుస్తున్నారు" అన్నాడు.

ఏదో వ్రాస్తున్న అతను టేబుల్ మీదవుంచి మేనేజరు గదిలోనికి వెళ్ళాడు. శ్రీనివాసరావును చూచి మేనేజరు "ఏమిటండి యీ స్టేట్ మెంటు? టోటల్సు సరిగా లేవు. మూడవందలా ఎనభైయారు అంటే త్రిప్పి ఆరువందలా ఎనభైమూడు అని వ్రాసారు. అలాగే సీరియల్ నెంబరు వేయండలో కొన్ని నెంబర్లు మ్రింగేశారు. ఒకటి రెండు, నాలుగు, ఐదు, ఎనిమిది ఇలాగా వరుస నెంబర్లు వేయడం? అన్నాడు విసుగ్గా.

"పొరపాటు అయిందండి! తప్పక సరిదిద్దుకొని బాగా వేస్తాను" అని ఆ నాలుగు నెలల స్టేట్ మెంటు ఫైల్సు కాగితాలు తీసుకొన్నాడు శ్రీనివాసరావు.

శ్రీనివాసరావుకు అతని మనసు అతని స్వాధీనంలో లేదు. ఏం చేస్తాము పాపం. వేరే క్లర్కులను యీపని చేయమంటే వాళ్లు ఏమి అంతగా పట్టించుకోరు. సూటు బూటు బాగా వేసుకొని ఇస్త్రీ మడతలు మడవకుండా కుర్చీలో కూర్చొని వెళ్ళాలని అనుకొనేవారే కాని యివన్నీ చేయాలని వార్లకు వుండదు. అందులోను బియే. బి.కామ్. లు చదివి గుమాస్తా వుద్యోగానికి వస్తేను, స్కూలు ఫైనలు చదివిన హెడ్ గుమాస్తా చెప్పిన పనులుచేయాలంటే వార్ల గౌరవానికే అవమానం అని అనుకుంటారు.

ఆరోజు ఫైల్సు కొన్ని యింటికి తీసుక వెళ్ళాడు. రేవు లేదికి యింకా రెండు రోజులువ్యవధి వున్నది. అంతలోపల స్టేట్ మెంటు ఆడిట్ కు తయారుచేసి పంపాలి.

అతని భార్య లక్ష్మి తన భర్త పడుతున్న బాధలు చూసి చాలా విచారించింది. రాత్రి 11 గం॥లు కావస్తుంది. కూతురు కాలేజిలో పి.యు సి చదువుతుంది. రాత్రి 10 దాక చదివి నిద్రపోతుంది. కాని శ్రీనివాసరావు ఆఫీసు ఫైల్సులు ముందర వేసుకొని ఏదో వ్రాసుకుంటూ వుండిపోయాడు.

లక్ష్మికి వారిని చూడగా తనకే బాధ అనిపించింది "ఏమండి ఏమండి" అని రెండు సార్లు పిలిస్తేను తలవంచుకొని వ్రాసుకుంటూ పోతున్నాడు. మరికొంత సేపటికి "ఏం లక్ష్మి! పిలిచావా?... అన్నాడు.

"మీరు ఏమి అనుకోపోతే నాకు చేతనైన సహాయం చేసి మీకు చేదోడుగా వుంటానండి" అన్నది.

శ్రీనివాసరావు "నీకేం తెలుసు లక్ష్మి! ప్రతిరోజు కలెక్షన్స్. నెలల ప్రకారం స్టేట్ మెంటు తయారు చేయాలి. అయిన అందులో పొరపాటు వస్తే చేసిన కష్టాలు ఫలితంలేకుండా పోతుంది" అన్నాడు.

"ఫరవాలేదండి! నేను ఎలా చేస్తానో మీరేచూడండి" అని తాను వ్రాయడం మొదలు పెట్టింది. అలాగ ఎంత సేపు మేల్కొన్నారో తెలియదు.

లక్ష్మి గంట చూడగా రాత్రి 1 గంట కావస్తుంది. శ్రీనివాసరావు ఆఫైల్సు మీదనే పడుకొని నిద్రపోతూ వుండడం చూచి లక్ష్మి దిండు తీసుకొచ్చి తలక్రింద వుంచి ప్రక్కగా పడుకో పెట్టింది.

తాను చేదోడువాదోడుగా భర్తకు సేవ చేయాలనే వుద్దేశ్యం లక్ష్మికుంది. కాని శ్రీనివాసరావే నిరాకరించేవాడు. కాని ఈనాడు తనపరిస్థితి చూచి సహాయం చేయడానికి ముందుకు వచ్చిన లక్ష్మికి బదులు మాట్లాడకుండా "సరే" అన్నాడు పాపం.

లక్ష్మి ఎంతసేపు ఆఫైల్సులు చూస్తూ స్టేట్ మెంట్సు తయారు చేసిందో తనకే తెలియదు. రాత్రి అంతా వ్రాసుకుంటూవుండడం వలన తల ఎత్తికూడ చూచే అవకాశం లేకుండా పోయింది.

ఇంతలో "అమ్మా! కాఫీ" అని తన ముద్దులకూతురు రమ కాఫీతీసుక వచ్చింది. అప్పుడు చూడగా సూర్యుడు లోపలనుండి యింకా ఆకాశానికి రాలేదు. "అమ్మాయి

రమా! తెల్లవారి ఏడుకావస్తుందే" అని కాఫీ తీసుకొని తాగింది.

రమ "అమ్మా! నాన్నగారిని లేపి కాఫీ ఇవ్వండి?" అన్నది. కాని లక్ష్మి "వద్దమ్మా! నాన్నగారు బడలికతో నిద్రపోతున్నారు. నీవు అన్నంతిని కాలేజికి పోయే అంతలో, ఉదయం 9 గంటలకు ఒకసారి వారిని లేపుతాను. అందాక నిద్రపోని" అని వ్రాయడంలో మునిగిపోయింది.

కండ్లు మూసి తెరిచే అంతలో ఉదయం 9 గం॥లు అయింది. లక్ష్మి శ్రీనివాసరావును లేపగా కంగారుగా లేచాడు. లక్ష్మి "మీరేమి కంగారు పడకండి ఆరు నెలలు స్టేట్ మెంటు రాత్రి అంతా కూర్చొని వేశాను. మీరు వేసిన నాలుగు నెలల స్టేట్ మెంటును కూడా కరెక్షన్ చేశాను. టోటల్సులోగాని స్టేట్ మెంటులో గాని ఏ తప్పులు వుండవు" అన్నది.

శ్రీనివాసరావు తన కండ్లను తానే నమ్మలేక పోయాడు తనభార్య యింత కరెక్టుగా చేస్తుందని. సంతోషంపట్టలేక లక్ష్మిని కౌగలించుకున్నాడు. "లక్ష్మీ! రాత్రంతా నీవు నిద్రలేక యివన్నీ వేసి, నన్ను కాపాడావు. నీ ఋణంఎలా తీర్చుకోను" అన్నాడు.

"భార్యాభర్తల మధ్య ఋణాలు ఎందుకు చెప్పండి? అయినా మీరు పచ్చగా సంతోషంగా పది కాలాలపాటు వుంటే నాకు అమ్మాయికి అంతేచాలు" అన్నది. ఇంతలో రమ వచ్చి "నాన్నగారు ఆఫీసుకు వెళ్ళాలిగా స్నానానికి లేవండి" అన్నది.

శ్రీనివాసరావు 'లక్ష్మీ! నీవు ఎంతవరకు చదువుకున్నావు అని ఎన్నోసార్లు అడిగాను. కాని ఎప్పుడు చెప్పేదానవు. ఇప్పుడు చెప్పు" అని అన్నాడు.

"మీ ముందర నాచదువు ఎందుకండి. అనిసందేహిస్తూ నేను బి.యే. పాస్ అయినాను.. ఇవన్నీ చెప్పి మీ మనసులో చెడ్డవుద్దేశాలు గాకుండా వుండాలని నా కోరిక. స్త్రీ చదవడం వుద్యోగాలుచేసి ఊర్లు ఏలడం కాదు. తన మనసుకు నచ్చిన భర్తను పెండ్లాడి వారి బాగోగులు చూస్తూ సంసారంలో కలతలురాకుండా భర్త తెచ్చిన జీతంతో సంసారం నడపాలి. అప్పుడే భార్యా, భర్తలను అర్థంచేసుకున్న వారవుతారు" అన్నది.

రమ తన తల్లి ఇంత చదివిందని ఎన్నడూ అనుకోలేదు. శ్రీనివాసరావు కూడ తనభార్య యింత చదువులు చదివి వుంటుందని ఏనాడైనా వూహించి ఎరుగడు.

"మీకు ఆఫీసు టైం కావస్తుంది. త్వరగా స్నానం చేసిరండి టిఫన్ చేసి వెళ్ళుదురుగాని," అని స్నానానికి పంపింది లక్ష్మి.

రమ సంతోషం పట్టలేక "అమ్మా! నీవు ఇంత చదువు చదివావే. ఏనాడైనా నాకు తెలియంది చెప్పావా?" అన్నది.

"అమ్మా రమ! నేను ఎన్నడు బి.ఏ. చదివానని అనుకోలేదు. నాన్న పరిస్థితి, అతను ఆఫీసులో పడే బాధలు చూస్తూవుంటే నాకే బాధ అనిపించింది. ఎక్కడ మనకు దక్కకుండా పోతారో అని రాత్రి అంత మేల్కొని యీ పని పూర్తి చేశాను. చూడు యిప్పుడు నాన్న ఎంత సంతోషంగా వున్నారో? తన భర్తకు సహాయపడని చదువెందుకు?" అన్నది బాధగా.

"నా బంగారు అమ్మ!" అని తన తల్లిని ముద్దు పెట్టుకున్నది రమ. ఇంతలో శ్రీనివాసరావు స్నానం చేసి, డ్రస్ వేసుకొని వచ్చాడు. లక్ష్మి వారికి టిఫను కాఫీ యిచ్చి ఆఫీసుకు వెళ్ళడానికి సహాయం చేసింది. ఆ రోజు శ్రీనివాసరావుకు ఎక్కడలేని సంతోషంగా వుంది. ఆఫీసు ఫైల్సు, స్టేట్ మెంట్సు తన భర్తకు యిస్తూ "జాగ్రత్తగా వెళ్ళి రండి. మీకు వీలుంటే మీ ఆఫీసు ప్యూన్ను మధ్యాహ్నం రెండు గంటలకు పంపండి మిగత రెండు నెలలు స్టేట్ మెంట్సు తయారుచేసి పంపంపుతానన్నది లక్ష్మి.

"అలాగే వెళ్ళోస్తా" నంటూ, ఆఫీసు బయలుదేరాడు శ్రీనివాసరావు.

ఆనాటినుండి శ్రీనివాసరావు ఇంటి పనులు పిల్లలు బాధ్యత అంతా లక్ష్మి మీద వుంచాడు. అనుకున్న ప్రకారం 8-వ తేది ముందుగానే ఆ సం॥ము స్టేట్ మెంట్సు తయారుచేసి యిచ్చినందువలన మేనేజరు చాలా మెచ్చుకున్నాడు. ఆడిటర్స రిపోర్టుకూడ బాగానే వచ్చింది. మేనేజింగ్ డైరెక్టర్లు కూడా శ్రీని

వాసరావు యొక్క పని, చురుకుతనం, అతను ఆఫీసుకు చేస్తున్న సేవను, ఎంతగానో మెచ్చుకున్నారు.

ఇలాగ కొద్ది రోజులు గడిచింది. కాని హెడ్ గుమాస్తా శ్రీనివాసరావు అలాగే వుంటున్నాడు. ఒక నాడు లక్ష్మి తన భర్తకోసం వాకిటనే నిలబడి ఎదురు చూస్తూంది. ప్రతిరోజు సాయంకాలం 6 గం॥కు వచ్చే వారు ఎందుకో ఆ రోజు రాత్రి 8-30 గం॥లు అయి తేను యింకా రాలేదు.

రూములో చదువుకొంటున్న రమ వచ్చి "అమ్మా! నాన్న యింకా రాలేదా?" అన్నది. లక్ష్మి వాకిలి దగ్గర వుండటం బాగులేదని "ఇంకా రాలేదమ్మా!" అంటూ హాలులో వచ్చి కుర్చీలో కూర్చొన్నది. కూతురు రమ, అమ్మ వెంబడే వచ్చి మరో కుర్చీలో కూర్చున్నది.

లక్ష్మి మనసులో "ఎక్కడికి వెళ్ళేవారుకాదే! ఎక్కడికి వెళ్ళి వుంటారు? ఒక వేళ ఆఫీసు ప్యూన్‌తో అయిన కబురు అందజేసేవారు. ఎక్కడికైన బయట వూరికి వెళ్ళారా?" అని ఏమేమో పిచ్చి ఆలోచనలు రాసాగింది. ఇలాగా ఎంతసేపు ఆలోచించుకుంటుందో తనకే తెలియదు. రమ కూడ అమ్మ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తుందని ఏమి మాట్లాడకుండా కూర్చొన్నది. ఇంతలో గంట "ఠంగ్, ఠంగ్" అంటూ తొమ్మిది కొడుతూ వుండగా ఇద్దరు గడియారం వైపు చూశారు.

అలాగే చాలాసేపు కుర్చీలో కూర్చొని వుండి పోయారు. ఉన్నట్లు వుండి యింటి వాకిటలో కారు ఆగడంతో యిద్దరు వాకిలి దగ్గరకు వచ్చారు.

'శ్రీ బాలసుబ్రహ్మణ్యం'


B M F

# పంపులు–మోటార్లు

శ్రేష్ఠమైన లోహాలతో, పనితనంలో అనుభవంగల నిపుణుల చే తయారు చేస్తున్నాము

విశేషాంశాలు:

- స్వల్ప విద్యుచ్ఛక్తితో అధికంగా మంచి నీళ్ళు
- ఎక్కువకాలం మన్నికకు నమ్మకమైనది.
- నిశ్శబ్దంగా పరుగు.
- శ్రేష్ఠమైన తయారి.
- ఖర్చులో తక్కువ.



తయారు చేయువారు:—

బాలసుబ్రహ్మణ్య ఫౌండరి

పటేల్ రోడ్ (Phone No. 24313) కోయంబత్తూరు-641009

ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు:...

అసోసియేటెడ్ ట్రేడర్స్ (డక్కన్) నెం.:-8570/2 రాష్ట్రపతి రోడ్

సికింద్రాబాద్ (ఎ.పి.)

ఇంతలో శ్రీనివాసరావు కారు దిగి చేతిలో పూల మాలను తీసుకొని, కారును వెళ్ళమన్నాడు. పూల మాలతో సరాసరి లోనికి వస్తూ తన భార్య మెడలో ఆ మాలను వేశాడు. "ఏమిటి యిదంతా?" అని బిక్క మొగంతో చూస్తూ వుండిపోయింది లక్ష్మి.

ముగ్గురూ లోనికి వస్తుండగా శ్రీనివాసరావు "లక్ష్మీ! జీవితంలో ఈనాడే పండుగ రోజు. ప్రతి మానవుడు ఒక్కొక్క మెట్టుగా పైకి రావాలని దానికోసం ఎన్ని ప్రయత్నాలు చేస్తాడో వూహించలేము. అలాగే నా జీవితంకూడ అధికారుల దగ్గర మంచిని పెంచుకుంటూ ఒక్కొక్క మెట్టుగా పైకివచ్చాను. హెడ్ గుమాస్తాగా వుంటున్న నేను ఈ నాడు పై మెట్టులో వచ్చి మేనేజరునయ్యాను.


దీనికంతటికీ కారణం ఎవరు? నీవు! నిన్ను పెండ్లి చేసుకొన్న నాటినుండి, ఏ రిమార్కులు లేకుండా అటెండరుగా వుంటున్న నేను పై పదవులకు ప్రమోషన్లు వస్తూ యీ నాడు ఉన్నత పదవిని అందుకున్నాను. నీవు రాత్రంత నిద్ర మేల్కొని మా ఆఫీసుల పని చేసి పెట్టినందుకు ఫలితం. మా మేనేజరు బయట వూరి బ్రాంచి ఆఫీసుకు ట్రాన్స్‌ఫర్ గా వెళ్ళారు. ఆఫీసులో నన్ను మేనేజరుగా నియమించారు" అని అన్నాడు సంతోషంగా.

"నేను ఆ రాత్రంతా మేల్కొని మీకు సహాయం చేసింది నాకు అంతగా తెలియలేదు. ఈ నాడు మీ గురించి ఎదురు చూస్తూ వుండలేక పోయాను. మీ నుండి నేను ఏది కోరడం లేదండి. మీరు సంతోషంగా వుండాలి. మీరు సకాలంలో యింటికి రండి అదే నాకు చాలు. మీరు 5 గం||ల కంతా యింట్లో లేకపోయే సరికి నా మనస్సు ఎన్ని బాధలు పడ్డాదో ఆ భగవంతునికే తెలియాలి" అని అంటూ ఏడుస్తూ తన భర్తను కౌగిలించుకున్నది లక్ష్మి.

"అవును నాన్న! మీరు లేకపోయేసరికి అమ్మ ఎంత బాధపడ్డదో చెప్పలేను. గుమ్మం దగ్గర వెళ్తుంది. వీధిలో చూచి, మరల లోపలకు వచ్చి కుర్చీలో కూర్చుంటుంది' ఇలాగే వందసార్లు అయినా చేసి, వుంటుంది" అన్నది దీనంగా రమ.

శ్రీనివాసరావు లక్ష్మి భుజం తడుతూ "ఇంకేమి భయం లేదు. ఇక మీదట నేను ఎక్కడికి వెళ్తేను నీకు చెప్పి మరి వెళ్తాను. మా స్టాఫ్ అందరు, క్రొత్త మేనేజరు కాబట్టి నాకు టీపార్టీ యివ్వడం వలన ఆలస్యం అయింది" అని అన్నాడు.

లక్ష్మి కన్నీళ్ళు తుడుచుకున్నది. రమ తన తల్లి అనురాగం, తండ్రి ప్రేమను చూచి ఎంతో మురిసిపోయింది.



జె. జి. ఫిలింస్ వారి 'పుణ్యానికొద్దీ పురుషుడు'లో జయంతి, గోకిన రామారావు ఝాన్సీ.